One of the first victims was Pandit Chandra Bhanu. He was served a deportation order by the State on 17th September 1932. Due to such injustice they began the constitutional fight with the Nizam's government. It was a fight between patience on one side and persecution on the other. They lodged their protests initially through Extract from the minutes of Hyderabad Civil Service Committee meeting held on 17th Khurdad, 134 If in A.P.State Archives. " According to V.Yashoda Devi in her article, "Social and Religious reform Movements in A.P. in the 19th and 20" "Unlike the Brahma Samaj, the Arya Samaj was revivalist in nature. They also undertook earnestly the work of social reform. The missionaries of Arya Samaj like Adipudi Somanatha Rao were engaged in receiving converted Christians and Muslims into the fold of Hinduism through a purification ceremony. p365 This probably irked the Nizam's government.

The resolutions, memorials and representations. They were finally driven to utter helplessness and desperation. The Nizam's government would often bring a last minute ban on the anniversary celebration planned by the Arya Samaj much in advance. They were not allowed on most occasions to go on a procession. When the grievances of the Aryas increased, the President Mahatma Narayan Swami submitted a memorial dated 9th August 1934, to his Exalted Highness seeking his personal and gracious intervention for the redressing of Arya Samaj grievances. He explained in detail

the role of the Arya Samaj as a universal organization and the decades of its service in the Nizam's government. He cited the services of some of them who worked as loyal and distinguished subjects of the Nizam. He lamented that a highly respected and renowned person like Pandit Ramachandra Dehlavi was treated so badly. He also pointed out that on the death of Pandit Keshava Rao, a judge of Hyderabad High Court of Judicature and pioneer of Arya Samaj, the Kotwal had served a notice that only a resolution on the occasion could be passed but no speeches were to be delivered. Therefore it was quite natural that such an order should provoke resentment, foster discontent and produce needless heart burning. He urged the government not to make any restriction on entry of Arya Samaj preachers in the state. No discrimination be made, their religion and their logical literature may not be forfeited without proper enquiry

After a long wait, a reply from the Political Member of HEH Nizam's government was sent. He wrote The case of Arya Samaj in Hyderabad from the Collections of Harishchandra Heda Gyanakumari Heda Samvai Seva Trust.

Pandit Narendraji along with other distinguished addressed a gathering in Halikhed.

He said "paap se daro paapi se nahi"(fear sin, not the sinner) This had a great impact on the youth who were determined to fight the atrocities of the Nizam's .from , Narendraji,opcit.p.p.32,33.

An intimation regarding this memorial along with the copy of the same was also sent to the Political Secretary, Foreign and Political Department, Government of India. The memorial submitted by the president was not even acknowledged by the Nizam in The Case Of Arya Samay opcit,p.8.

"I am now desired to inform you that there is no question of putting any restrictions in the way of the followers of any religion or sect in Hyderabad state. HEH, the Nizam's government is and always has been impartial in the treatment it accords to its subjects, of whatever religion or sect or denomination they may be ... I am to add therefore that there has been no idea of putting the Arya Samajists in particular under any special disabilities."

But the debate between the Aryas and the Nizam's government continued as there were many misgivings on the part of the government. Shri Narayana Swami, Swami Swatantranand and Acharya Ramadev came in a deputation to see for themselves the conditions in the state. They were allowed to move freely and address meetings. But the moment they left the state all the restrictions were revived with greater vigour.

In 1935, the first Taluqdar of Bidar ruthlessly dealt with Arya Samaj at Nilanga. in Bidar district. Havan Kund and Samaj Mandir were desecrated and destroyed. The Samaj registered its protest against this sacrilegious action of the Taluqdar. Nawab Zuloader Jung, the Police Secretary of the State ordered the Taluqdar to reconstruct the Mandir and the Havan Kund, spending money from his own pocket.'

But the attitude of the government was very stiffened. The Samaj could not celebrate any functions, meetings relating to death anniversary and birth anniversaries dates of great personalities, religious ceremonies, fairs, Nagar kirtans, literary activities, conduct schools or have Havan Kund or unfurl 'OM' flags. After intensified endeavors, the Samaj was permitted to start an under weekly, Vaidic Adarsh in 1934.

But the fearless and frank tone of Pandit Narendraji in it displeased the government and its publication was stopped by a government order in 1935. In 1936, at Humnabad - Manik Nagar, the Arya Samaj workers had commenced their preaching work. A few mussalmans picked up a quarrel with a 'Nagar Kirtan' party and there was a scuffle and a clash. The police appeared on the scene encouraging the musalamans to chastise the Aryans. The two famous brothers Bansilal and Shamlal and Pandit Narendra were arrested. At Umerga, a worker by name Ramachandra was found to have a copy of Satyartha

Prakash. It was seized by the police as a seditious book. A Great agitation had to be made after which the Satyartha Pakash was returned to Ramachandra.

When the circular No.53 which forbade all meetings of every character was issued in 1937, the Arya Samaj protested against it by holding celebration without any prior sanction. That year, an Arya Samjist, Veda Prakash, was persuaded to accept Islam but on his stubborn rejection to do so he was murdered at Gunjoti. An All India Aryan Conference was held from 25 th to 29th December 1938 in Sholapur now in Maharastra. The president of the session Sri Madhav Sri Hari Annay addressed the Nawabs and Rajahs saying that "in today's world they need the help of the people to govern and to hand over responsibility to them"

According to Rajandra in his book AsafJahis of Hyderabad, The Arya Samaj, which was basically a movement of religious reform, inevitably strayed into political territory'to take the cause of the majority community in Hyderabad which was living under unspeakable disabilities.

The Arya Samaj defied the order of the government in 1938 that their permission be sought before a Havan Kund was constructed anywhere. The resentment in the majority community and the high-handedness of the government led to a number of communal riots in the year 1938. • At Gulbarga, in 1938 riots burst out because a few drops of colored water soiled the dress of a Musalman during Holi celebration. Prominent Hindu local leaders were arrested and sentenced. • The notorious Dhulpet communal riot took place in Hyderabad in 1938 when 21 active workers of Arya Samaj were arrested.

• A serious riot took place at Vidigir during the Dasara celebration in 1938 in which Shiv Shyamlal was arrested along with 20 colleagues. He died in Bidar jail. It is reported that some foul play was the cause of his death. • To stop the activities of Pandit Narendra, the government arrested and sent him to Mannanoor.

During this period an open letter was written to Sir Akbar Hydari, the Premier of Hyderabad. Though initially he was very broad minded and benevolent he played into reactionary hands and thus had disappointed the people of Hyderabad. Excerpts from the letter which was published and printed are given below.

"Your Excellency, pardon me for the liberty but I believe even great men need sometime be told some plain home truths... you have an eye for merit and appreciate good work done by others, Although prejudiced against Arya Samajists, your sincere regard for the service rendered by them in plague and in influenza is well known ... You have never lost any opportunity to exercise your influence to utilize your position for the good of the Muslims... The yeomen contribution you have made to the perpetuation of Muslim stewardship of Hyderabad by the inauguration of the Osmania University cannot be equaled by any one before or after you...By the acquisition of the Railway you have opened fresh avenues of services for Muslims, who were in microscopic minority in the Railway services before acquisition by the Government ... The reasons for your change in attitude, Sir Akbar, can I think be traced to the last communal riots in Hyderabad. It is an open secret that you were surrounded by reactionaries during these riots. The whole blame for the riots was piled on the poor AryaSamajists and the Hindus by the Information Bureau.



# యజ్ఞమయ జీవనము

(జీవనములో జీవించె కళ)

హిందీ మూలం ప్రణేతా : ఆచార్య ప్రేమ భిక్షు,
తెలుగు స్వేచ్ఛానువాదము : దేవరకొండ దత్తాత్రేయ

## వేద మహిమ

ఓమ్ భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహిః । ధియో యోనః ప్రచోదయాత్ ॥

-యజు 36-3

### గాయత్రీ సంకీర్తనము

ప్రాణదాతా, సంకట త్రాతా, హే సుఖదాతా ।
ఓమ్, ఓమ్ ॥

సవితా మాతా, పితా, వరేణ్యం భగవన్ భ్రాతా । ఓమ్, ఓమ్ ॥

నీ శుద్ధ స్వరూపమును మేము ధారణ చేయుదుముదాతా ! ఓమ్, ఓమ్ ॥

మా సుకర్మలలో ప్రజ్ఞను ప్రేరేపింపుము. విశ్వదాతా ! ఓమ్, ఓమ్.

ఓమ్ స్తుతామయా వరదా వేదమాతా, ప్రచోదయంతాం, పావమాని ద్విజానాం । ఆయుః ప్రాణం ప్రజాం పశుం కీర్తి ద్రవిణం బ్రహ్మవర్చసమ్ । బ్రహ్మండత్వా వ్రజత బ్రహ్మ లోకం ॥

-అథర్వ (16-1-91)

మాన్య మాతలారా ! పుత్రీ, పుత్రులారా ! ఉపస్థిత సత్సంగ ప్రేమీ మిత్రులారా ! మనము సౌభాగ్యశీలురము. మనకు ఈ దివ్యమైన మానవ శరీరము లభించినది. మనము మరింత గొప్ప సౌభాగ్యవంతులము. ఎందుకనగా మనకు ఈ ధరిత్రి యొక్క సర్వోత్తమ భూ-భాగము లభించినది. ఇది గౌతమ, కపిల, కణాద, పతంజలి, వ్యాస, జైమిని మరియు పాణినీ వంటి ఋషి, మునుల యొక్క జన్మధాత్రీ, భగవాన్ మర్యాద పురుషోత్తముడు, యోగిరాజ్ శ్రీకృష్ణ భగవంతుని వంటి మహనీయ వ్యక్తుల మరియు సీతా, సావిత్రీ, గాయత్రీ, మైత్రేయీ వంటి విదుషీమణి దేవీ దేవతలకు జన్మనిచ్చిన గౌరవము ఈ పుణ్య భూమి భారతమాతకు లభించినది. ఈ పుణ్యమయీ మహిమాన్విత గౌరవము ఈ భారత భూమిలో జన్మించిన ధన్యజీవులము మనము.

మిత్రులారా ! మాతలారా ! భారతమాత వంటి మాతృభూమి ఒడిలో మనకు ఈ మానవ శరీరము లభించినది. అంతేకాదు, మనకు ఈ పవిత్ర వైదిక సత్సంగములో పాల్గొనె సుయోగము లభించినది. మనకు ఆచార్య రూప యుగపురుషుడు మహాన్ క్రాంతికారీ దయానందుని వంటి అపూర్వ ఆచార్యుడు లభించి యున్నాడు. అతడు స్వయముగా విషపానము చేసి మనకు వేదామృత కలశాన్ని ప్రసాదించినాడు. యుగ యుగాంతముల తర్వాత మరల మనకు ఈ వ్యవస్థ లభించినది. "వేదములను చదువుట, చదివించుట మరియు వినిపించుట సమస్త ఆర్యుల పరమ ధర్మము".

మిత్రులారా ! రామాయణము చదువుట ధర్మము. మహాభారతము మరియు భగవద్గీత చదువుట ధర్మము. సత్యార్థ ప్రకాశము మరియు ఋగ్వేదాది భాష్యభూమిక చదువుట ధర్మము. కానీ, వేదములను చదువుట-చదివించుట-వినుట-వినిపించుట పరమ ధర్మమై యున్నది.

"స్తుతామయా వరదా వేదమాతా ప్రచోదయంతామ్...బ్రహ్మలోకం"

మిత్రులారా ! ఈ పవిత్ర మంత్ర చింతనము మనకు వేదము తల్లియని చెప్పుచున్నది. ఉత్తమమైన తల్లి తన సంతానమును తప్పు మార్గము నుండి తప్పించి సుపథ మార్గమున నడుచునట్లు ప్రేరేపించును. "త్వమేవ మాతాచపితా త్వమేవ" విశ్వధాత్రీ మాత తన అమృత పుత్రులను దురితముల నుండి త్యజింపజేసి భద్ర మార్గమున పయనించునట్లు ప్రేరేపించుచున్నది.

### ఈశ్వరీయ జ్ఞానము యొక్క ఆవశ్యకత

ప్రపంచములో సాధారణముగా రెండు విధములైన జ్ఞానము ప్రకటిత మగుచున్నది. 1) సామాన్య జ్ఞానము, 2) విశేష జ్ఞానము. సామాన్య జ్ఞానము జీవులకు స్వాభావికముగనే లభించును. ఆవు, గేద, గుఱ్ఱము మొదలగు పసువులలో మరియు పక్షులలో మృగ జాతులలో కేవలము భోగశక్తిని చూడగలము. అవి అన్నాది పదార్థములను భుజించును. కాని వాటిని ఉత్పత్తి చేసిన వృద్ధి చేయు జ్ఞానము వాటికి లేదు. మనుష్యులలో భోగశక్తితో పాటు తమ కర్తవ్య శక్తితో అన్నాది పదార్థములను వృద్ధి చేయు విశేష జ్ఞానము కలదు. మనుష్యులకు ఈ విశేష జ్ఞానము మరొక విశేష నిమిత్త కర్త ద్వారా లభించినదని తెలియుచున్నది. మనకు ఈ నైమిత్తిక జ్ఞానము మన తల్లి, తండ్రి, గురువు మొదలగు వారి వలన లభించుచున్నది. వీరు లేకుండ మానవ జీవులకు విశేష జ్ఞానము లభించే అవకాశము ఎంత మాత్రము లేదు. మనము మన గురువులతో భాషాజ్ఞానమును, ప్రపంచ జ్ఞానమును నేర్చుకొందుము. ఈ గురు పరంపర జ్ఞానము అనాది మానవ నిర్మాణ కాలము నుండి పరంపరగా లభించుచున్నది. గురువులు నేర్పకుండ ఏ మనుష్యుడు భాషా మరియు లోకజ్ఞానమును నేర్చుకొన లేడు. అయితే అది సృష్టిలో మనగురువులకు గురువు ఎవరైయుందురు ? యోగ దర్శనా చార్యుడైన ఋషి మానవ మాత్రులందరికి ఆది గురువు పరమాత్ముడని చెప్పుచున్నాడు. "స పూర్వేషామపి గురుఃకాలెనా నవచ్ఛేదాత్" -యోగదర్శనము (1-26) పరమేశ్వరుడు మనందరికి ఆది గురువు. పరమేశ్వరుడు సృష్టి ఆరంభములో ఋషుల హృదయములో వేదములను ప్రకాశింపజేసి వారికి భాషా జ్ఞానము నేర్పెను. ఆ తర్వాత మరొకరు నేర్చుకొనుట, నేర్పించుట పరంపరగా కొనసాగుచున్నది. ఈ విధముగా జగత్తులో ఈ ఈశ్వరీయ జ్ఞాన ధారా, ఆ పరమ గురువు పరమేశ్వరునిదే యని ప్రకట మగుచున్నది.

ప్రియ బంధువులారా ! మాతలారా ! ఒకే తల్లి గర్భములో జన్మించిన ఒక బాలుడు ఆరోగ్యవంతుడుగానూ, రూపవంతుడుగానూ, మేధావిగానూ, లోకప్రియుడుగాను ఉండును. కానీ అదే తల్లి గర్భములో జన్మించిన మరొక బాలుడు వికలాంగుడుగానో, బుద్ధిహీనుడుగానో, అకీర్తివరుడుగానో ఉంటు ఉన్నాడు. ఒకే సాంచాలోని ఇటుకలన్ని ఒకే రూపములో ఉండును. కాని, ఒకే తల్లి గర్భమున జన్మించిన ఇద్దరు బాలురలో ఈ భేదమెందులకు ? దీనికి కారణము, ఆ బాలుర యొక్క పూర్వ జన్మ కర్మ ఫలము మరియు ఈశ్వరీయ న్యాయ వ్యవస్థ పరిణామము.

ప్రియ మిత్రులారా ! మన సంతానమునకు గానీ, లేక సేవకునకుగానీ కుకర్మలు చేయకూడదని తెలుపకుండ, వారుతెలియక చేసిన కు

కర్మలకు వారిని దండించుట న్యాయ సమ్మతము కాదు. నిషేధింపబడిన కార్యములను వారు తెలియక చేసిన, తెలిసి చేసిన దండనార్హులగుదురు. ఏ కార్యములు చేయనగునో, ఏ కార్యములు చేయగూడదో మొదట యజమాని తన భృత్యునకు గాని లేక తన సంతానమునకు గాని తెలుపవలెను. అట్లు తెలియజేయకున్న న్యాయ వ్యవస్థానుసారము దోషి యజమాని అగును. వివేకవంతుడైన యజమాని మొదలు తాను న్యాయము పాలించును. పరమేశ్వరుడు న్యాయకారి. కావున విధి నిషేధములను వేదము ద్వారా మానవ సమాజమునకు ముందే తెలియ చేసినాడు. అట్టి ఆజ్ఞలను ఉల్లంగించినవారు దండనార్హులగుచున్నారు. ప్రపంచములో వేల కొలది జీవులు నానా ప్రకారములైన దుఃఖములను పొందుచున్నారు. వారిని చూచిన మనుష్యుడు ఆ దుఃఖములను కారణము పూర్వ జన్మ ఫలమని అనుకొనునా ? లేక ఈశ్వరుడే అన్యాయకారి అనుకొనుకొనునా ? కాని ఈశ్వరుడు సర్వదా న్యాయకారి. అతనిని అన్యాయకారి అను కనుట మూర్ఖమగును.

ఔను ఈ దుఃఖములన్నియు మనుష్యుల పాపకర్మల ఫలములు. పాపము, ఈశ్వర ఆజ్ఞను ఉల్లంఘించుట వలన లభించుచున్నది. ఈ విధముగా తెలియ బడుచున్నదేమనగా, ఈశ్వరుడు తన సంతానమునకు పాప దోషములు అంటకుండా ఉండునట్లు ఆదేశించినాడు. ఈ విధముగా ఈశ్వరీయ ఆదేశములను పాలించిన వారికి సుఖము మరియు పాలించని వారికి దుఃఖము కలుగుచున్నది. ఒక చిన్న రాజ్య పరిపాలన కొరకు సంవిదానము లేక పరిపాలన చట్టము అవసరమగుచున్నది. అయితే ఈ అఖిల విశ్వబ్రహ్మాండమును పాలించుట కొరకు విశ్వవ్యాప్త సంవిదానము లేక శాంతి భద్రతల, చట్టము అవసరము. అట్టి సంవిదానము లేక శాంతి భద్రతల చట్టమునకు పేరే "వేదము" ఇందులో సమస్త బ్రహ్మాండములోని జ్ఞానము మరియు విధి నిషేదములు ఉల్లేఖింపబడియున్నవి. జీవుల కళ్యాణార్థము పరమేశ్వరుడు సృష్టి ఆదిలోనే ఈ వేదజ్ఞానమును ప్రకాశింప జేసెను.

రండి ! ఈ విషయములో మరికొంత తెలుసు కొనుటకు ప్రయత్నించుకుందాము. చూడండి ! ప్రపంచమంతటికి ఒకే సూర్యుడు వెలుగు నిచ్చుచున్నాడు. ఇది ఈశ్వరీయ ప్రకాశము. మిగతా వెలుగునిచ్చె దీపాలు, దివిటీలు, కరంటు బల్బులు అన్నియు మనుష్యులు చేసినవి. అవి వారి వారి పరిమిత పరిధిలోనే వెలుగు నిచ్చును. ఆదే విధముగా ప్రపంచమంతటికి ఈశ్వరీయ వేదజ్ఞానము ఒకటిగానే ఉన్నది. మిగతా జ్ఞాన పుస్తకములన్నియు మనుష్యులు చేసినవి. ఈశ్వరీయ వేదజ్ఞానము సృష్టి ఆదిలోనే, ప్రకాశింపబడినది. ఇది మధ్యలో రచింపబడలేదు. సూర్యునిలో ఏ భాగము కూడా అంధకారములో లేదు. అది సంపూర్ణముగా, ప్రకాశించుచున్నది. అదే విధముగా ఈశ్వరీయ వేద గ్రంథము సమస్త సత్‌విద్యలు సంపూర్ణముగా విద్యమానమై యున్నవి. ఏ విధముగానైతె ఈశ్వరుడు నిర్మాణము చేసిన సూర్యుడు మరియు వాయువు అందరి కొరకు ఉన్నదో, అదే విధముగా ఈశ్వరీయ వేదజ్ఞానము కూడ అందరి కొరకు ఉన్నది. "శృణ్వంతు విశ్వే అమృతస్య పుత్రాః" మరియు "యథేమాం వాచం కళ్యాణీ మావదాని జనేభ్యః" ఈ పావనీయ వేదమంత్రము ఆధారముగా భగవంతుడు వేదజ్ఞానమును సమస్త మానవుల కొరకు అనగా సమస్త వర్ణముల వారి కొరకు ఇచ్చి యున్నాడు. అది అన్ని కాలములలో అన్ని దేశములలోని సమస్త స్త్రీ పురుషుల కొరకు సమాన రూపమున ఇవ్వబడినది. సర్వకాలిక, సార్వభౌమిక, శాశ్వత సత్య జ్ఞానమును పొంది జీవనమును ధన్యము చేసికొనవలెను. ఏ విధమైన భేద భావము లేకుండ ప్రపంచములోని సమస్త జనులు వేదజ్ఞానమును పొందుటకు అర్హులై యున్నారు.

ప్రియ బంధువులారా ! మాతలారా ! ఒకప్పుడు ప్రపంచ మంతటిలో ఒకే-ఒక ధర్మ గ్రంథము వేదము ఉండెడిది. ఒకే-ఒక ధర్మము వేదధర్మము ఉండెను. అదే సనాతన ధర్మము. మానవ ధర్మము. ఒకే ఒక ఉపాస్య దేవుడు "ఓమ్" ఉండెను. ఒకే గురుమంత్రము "గాయత్రీ మంత్రము". ఒకే ఒక అభివాదము "నమస్తె". ప్రపంచమందలి శ్రేష్ఠ మానవులందరు "ఆర్యు" లని పిలువబడుచుండిరి. అప్పుడు ఒకే విశ్వభాషా "సంస్కృతము" ఉండెను. ఈ ఏదు సూత్రములతో బంధింపబడిన మానవ ప్రజా సుఖశాంతుల ధారలతో స్నానమాడుచు "వైదిక ధర్మాశ్రమ" ధర్మములను పాలించుచు తమ జీవనములను ధన్యము చేసి కొనుచుండిరి.

నాటి వైదిక యుగము అంతటి ఔన్నత్యముగా ఉండెడిది. మహాభారత యుద్ధములో ప్రపంచమందలి రాజాధిరాజులందరు పాల్గొని భీకర యుద్ధములో, మహామణులందరు మరణించిరి. రాజ్య వ్యవస్థ చిన్నాభిన్నమై వేదజ్ఞులు-విద్వాంసులు, నశించిరి. భారతీయ సభ్యత, సంస్కృతికి వక్ర భాష్యములు వ్రాసుకొని, పరస్పరము తగవులాడు కొనుచు దేశమును క్రమముగా పరాధీనము చేసిరి. "త్రయోవేదస్య కర్తారో భాణ్డ ధూర్త నిశాచరా" అని చెప్పుకోవటం జరిగినది. ధర్మము స్థానమును అధర్మము ఆక్రమించినది. పవిత్ర యజ్ఞములో, పశుబలి ఆరంభమైనది. మద్య-మీన-మాంస-మైథునములు మోక్షదాయకమని క్రూరముగా తాండవించినది ! ఉవ్వట-మహీధర సాయణ వంటి మూర్ఖుల ద్వారా వేదములు ఎంతటి క్రూరముగా నిందింపబడినవి !

ఇలా సహస్రాబ్దముల తర్వాత మరల ఆ పరమ కరుణామయి, మంగళమయి మాతకు ఈ దేశముపై కృప కలిగినది. వేదోద్ధారకుడు సత్య సనాతన ధర్మోద్ధారక ఆచార్య దయానందుని వంటి సుపుత్రుని పొంది భారతమాత మరొక మారు ధన్యమైనది. దయానంద మహర్షి ప్రబల ప్రభంజనుడై వేద సూర్యుని కప్పబడిన మత మతాంతరములకు, సంస్కారములను ఛిన్నాభిన్నము చేసి మానవ ప్రజలను వేదమార్గమునకు ప్రేరేపించెను.

మహర్షి పునః ఆర్య సమాజమును స్థాపించి, మన ఉపాస్య దేవత "ఓమ్" అనే ప్రియమైన నామమును మరియు ఆర్య అభివాద "నమస్తె" ను మరియు గురుమంత్రము "గాయత్రీ"ని ఇచ్చెను. మనము మరిచిపోయిన యజ్ఞయాగములను పునరుద్ధరించెను. సత్యార్థ ప్రకాశము-సంస్కారవిధి-ఋగ్వేదాది భాష్య భూమిక వంటి మహోన్నత గ్రంథ రాజములను మనకిచ్చి, మనలను వేదనుయాయులను చేసెను. నేడు మనము వేదముల శ్రవణ-శ్రావన పావన పర్వములను, సప్తాహములను ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్సాహముగా నిర్వహించు కొనుచున్నాము. రండి ! మనమందరము వేదోద్ధారక మహర్షి దయానంద సరస్వతీకి హార్దిక కృతజ్ఞతలు తెలుపు కొందాము.

**"వేదోద్ధారక జగద్గురు మహర్షి దయానంద సరస్వతికీ" "జై" "వేదధర్మ ప్రతిపాలకుడు భగవాన్ మర్యాదా పురుషోత్తమ శ్రీరామచంద్రుడు" "వేద మర్యాదా సంరక్షక మహాయోగీశ్వర శ్రీకృష్ణునకు" "జై"**

# జీవన కళ

## త్రివేణి సంగమము-ఆస్తికత యొక్క ప్రవాహము

తెలుగు స్వేచ్ఛానువాదము : దేవరకొండ దత్తాత్రేయ

**ఓమ్, ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాంజగత్ । తెన త్యక్తేన భుంజీథా మాగృధ కస్య సిద్ధనమ్ ॥**

మాన్య మాతృశక్తి ఉపస్థిత సత్సంగ ప్రేమి బంధువులారా ! మనమందరము అత్యంత సౌభా గ్యశాలురము. మనము మన జన్మ-జన్మాంతర సాధన మరియు పరమపిత పరమాత్ముని అసీమ కృపవలన మనకు ఈ దివ్యమాన శరీరము లభించినది. మన ఈ అమూల్య మానవ జీవ నము ఎట్లు సఫలమగును ? అందు కొరకు ప్ర ప్రథముగా మన జీవన ఉద్దేశ యాత్రను తెలును కొనవలెను.

భగవంతుడు ఈ మన మోహన సుందర సృష్టి నిర్మాణము చేసి అందులో అన్ని విధము లను వనస్పతులను, ఔషధ మొక్కలను, అన్నాది ధాన్య ఫల పుష్పములను, ఔషధ మొక్కలను, అన్నాది ధాన్య ఫల పుష్పములను మరియు పశు పక్షులను, కృమికీటకాదులను రచించెను. అంతిమ రచనగా సృష్టికి ముకుటాయ మానమైన అత్యంత అద్భుత సుందర శృంగార మనుష్య శరీరములను నిర్మించెను. మానవ నిర్మాణముతో పాటు వారి జీవనోద్దేశముల పరిచయము కొరకు ఈ సృష్టిలోని సమస్త పదార్థములను ఎట్లు ఉప యోగించు కొనవలెనో తెలుపుచు, వారి జీవన లక్ష్య సిద్ధి కొరకు జ్ఞాన-విజ్ఞాన వేద జ్ఞానమును ఉ పదేశించెను. అయితె, వేదము ఏదేని పూజా పఠన కొరకు గాని, ఫల పుష్పాదులతో అలంక రించి, అన్నాది పదార్థములు సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజించుటకు ఉద్దేశించిన గ్రంథము కాదు. వేదము చదువుకొనుట వలన బ్రహ్మ జ్ఞానము కలుగును. వేదము మనకు జీవన కళను నేర్పును. జీవన విధానమును నేర్పును. లోక కళ్యాణ మార్గమును ఉపదేశించును. చివరగా మోక్ష సాధనకు మార్గమును దర్శింప జేయును.

"మనము జగత్తులో జన్మించినపుడు, జగత్తు నవ్వినది. మనము ఏడ్చితిమి. మనము మన జీవిత కాలములో, జగత్‌లో ఏదైన పుణ్యకార్య ములు చేసి నవ్వుచు వెళ్ళవలెను. అప్పుడు జగత్ ఏడ్చును. ఇది జీవనములో జీవించె విశేష కళ యగును.

తీవ్ర విష ప్రభావములో శరీర మంతయు దుర్భర యాతన కలిగించుచుండెను. అంగాగ ములన్నియు పీడాగ్రస్తమై బాదించు చుండెను. కాని జీవన కళాచార్యుడు మహాయోగి దయానం దుని ముఖవర్చస్సులో ఒక అలౌకిక మందహా సము తాండవించుచుండెను.

"హా ! నా ఈశ్వరా ! ఎంత గొప్ప లీల చేసితివి ! నీ కోరిక ఇదే కాబోలు ! నీ కోరిక పూర్ణమగు గాక ! అని చెప్పుచు దీర్ఘ నిశ్వాసతో పరమ పవిత్ర "ఓమ్" యొక్క ధ్వనిచేయుచు జీవన లీలకు విరామ మిచ్చెను.

ఇచ్చట ప్రభో ! నీ ఇచ్ఛా పూర్ణమగు గాక ! అనగా నీ వేదజ్ఞాన పాలన నా ధర్మము. వేదముల శిక్షణానుసారము నా సమస్త కర్తవ్య కర్మలను పూర్ణ సఫలతో నీ ఇచ్ఛానుసారము చేసితినని దీని భావము. సమర్పిత జీవనము యొక్క ఆ ధర్మమే జీవన కళ యగును.

**ఈశావాస్య మిదం సర్వం యత్కించ జగత్యాం జగత్ । తెన త్యక్తేన భుంజీథాః మాగృధః కస్య సిద్ధనమ్ ॥**

పవిత్ర యజుర్వేదములోని (40)దవ అధ్యా యములోని మొదటి మంత్రము. ఇది జీవన కళ యొక్క తాళపు చెవి. ఇది జీవన కళ యొక్క తాళపు చెవి. ఇది విశ్వశాంతికి ఆధారమైనది. మంత్రము యొక్క మొదటి సూత్రము వైదిక త్రైత వాదము. మంత్రము చెప్పుచున్నది, (యత్కించ) ఏ దైతె (జగత్యాంజగత్) ప్రపంచములో స్థిరమై యున్నదో (ఇదం సర్వం) అది యంతయు (ఈశావాస్యము) ఈశ్వరునితో నిండి యున్నది. అనగా, ఈశ్వరుడు ఈ జగత్ నందలి సమస్త అను, అణువులో వ్యాప్తమై యున్నాడు. ఈశ్వరుడు సర్వ వ్యాపకుడు. ఒకటి వ్యాప్య జగత్, రెండవది దానిలో వ్యాపక పరమాత్మ. ఈ విధముగా రెండు సత్తాత్మక పదార్థముల అస్తిత్వము మంత్రాంశముతో తెలియుచున్నది. ఇప్పుడు మంత్రములోని ఉ త్తరార్థములో (త్యక్తైన భుంజీథా) త్యాగపూర్వకముగా భోగానుభవము మరియు (మాగృధః కస్య సిద్ధనం) ఎవరి ధనము ఆశించకుండ మరియు ఈ సమస్త ధనము పరమాత్మునిదని తెలుసుకొని, దానిని ఉపయో గించు కొనుమని ఆదేశించనైనది. ఈ ధనము ఎవరి కొరకు ? ఇది ప్రకృతి కొరకైతె అవసరము లేదు. ఇది నిశ్చయముగా మూడవ అనాది చేతన సత్తా జీవాత్మ కొరకై యున్నది. ఈ విధముగా మంత్రము మనకు, ఈశ్వర-జీవ-ప్రకృతి యొక్క "త్రికీ" పరిచయము.

ఈ ప్రపంచమును శ్రద్ధగా పరిశీలించి నపుడు మనకు ఇందులో మూడు తత్వముల బోధ కలుగు చున్నది. 1) నేను, 2) నీవు, 3) అతడు (అనగా పరమాత్మ). ఈ మూడు శాశ్వత సత్తా కలిగిన తత్వములు. ఈ విశ్వములోని మూలతత్వ ములని గోచర మగుచున్నది. ఈ మూడింటి అస్తిత్వములో మనకు దృఢమైన విశ్వాసము ఉండవలెనని మంత్రము వలన తెలియుచున్నది. అంతే కాదు, ఈ మూడింటి పరస్పర సంబంధ ముల జ్ఞానము కూడ మనకు తెలియవలె. అప్పుడే జీవనములో జీవించె కళ రాగలదు.

మిత్రులారా ! మాతలారా ! ఒకానొక రున్నారు వారి విచారము ఈ విధముగా నున్నది. ఏది కనబడుచున్నదో, అదే సత్యము. ఏది కనబడకు న్నదో, అది అసత్యము. కల్పితము. అనగా ఈ సంసారములోని భోగ పదార్థములు, ఈ శరీ రము, ఇంద్రియములు మరియు భవనములు, ఏవి కనబడుచున్నవో అవి అన్ని సత్యము. ఇది వారి యొక్క నినాదము. భావన. అను-త్రాగు- వినోదించు (Eat, Drink and be Merry). రావ ణుడు సీతతో ఈ విధముగనే చెప్పెను. "భుంక్ష్వ భోగాన్ పిబ రమస్వచ" ప్రపంచ పదార్థములను బాగా, బాగా అనుభవించు. చచ్చిన తర్వాత ఏమగునో ఎవరు చూచెను ? పరలోకము, పునర్జన్మము లన్నియు మిథ్య. ఈశ్వరుడు కన బడదు. ఆత్మ అనేది ఏది లేదు. అది కనబడదు. కావున ఇవన్నియు మిథ్య కల్పనలు.

రెండవ వారు కొందరున్నారు, వారు అంటారూ, ఈ ప్రపంచములో ఏది కనబడుచు న్నదో, అది యంతము మిథ్య-స్వప్నము వంటిది. ఏది కనబడుట లేదో, అదే సత్యము. ప్రపంచము కనబడుచున్నది మాతా-పితా-భాయీ, బంధువులు, ఇరుగుపొరుగు వారు. సమాజము రాష్ట్రము ఇవన్ని కనబడుచున్నవి, కాని ఇవన్ని మిథ్యమని చెప్పుచున్నారు.

పరమాత్ముడు కనబడుట లేదు. కావున అది సత్యము.

"బ్రహ్మ సత్యం- జగన్మిథ్యా-సర్వం ఖల్విదం బ్రహ్మనెహనా నాస్తి కించన" ఇవి వారి ప్రభోద వాక్యములు.

ఆశ్చర్యము కలిగించె ఈ అతి భౌతిక వాదము ఆశ్చర్యము కలిగించె అతి ఆత్మవాదము వలన లోకములో నిష్క్రియత నిరంతరాయముగా పోషింపబడి, వ్యాపించి, దేశము-రాష్ట్రము పరాధీనమై, వేల సంవత్సరము ఈ దేశవాసులు బానిసలుగా, దరిద్రము అనుభవించిరి.

విద్యాంచఽ విద్యాంచ స్త ద్వేదో భయం సహ !
అవిద్యాయామృత్యుం తీర్త్వ విద్యాయాఽ మృత మశ్నుతె ॥

భౌతికతా (అవిద్యా) మరియు ఆధ్యాత్మికతా (విద్యా) ఈ రెండింటి సమన్వయ (సహచర)యే జీవనము. జీవించె నిజమైన కళ. భౌతిక ఉన్న తితో భౌతిక దుఃఖములు దూరమై ఆవశ్యక సుఖ-సువిధములు లభించుసు మరియు అధ్యాత్మిక ఉన్నతితో, అమృతత్వము, మోక్షము యొక్క శాంతి లభించును. లోక, పరలోక ఈ సంబంధమే జీవన కళ. వైశేషిక దర్శన ఆచార్య మహర్షి కణాద శబ్దములో "యతోఽభ్యుదయ నిఃశ్రేయ స సిద్ధి స ధర్మః" లోకము మరియు పరలోకముల సమన్వయమే ధర్మ తత్వము. ఇదే జీవన మార్గము. ఈ విషయము ఇంకా స్పష్ట ముగా అర్థమగుటకు ఒక దృష్టాంతము కథ కలదు. దానిని శ్రద్ధగా వినండి !

ఒక గ్రామములో ఒక గృడ్డివాడు మరియు ఒక కుంటి వాడు ఉండెవారు. ఒకసారి ఆ గ్రామము అగ్నితో తగులబడి పోవుచున్నది. గ్రామములోని వారందరు ప్రాణ భయముతో పారి పోవుచుండిరి. ఈ కుంటివానికి, గుడ్డివానికి సహాయముచేసేవారు ఎవరు లేక దుఃఖించు చుండిరి. అగ్ని జ్వాలలు సమీపమునకు చేరు చుండెను. వారికి ఈ దుర్ఘటన నుండి తప్పించు కొనుటకు ఏమి మార్గము కనబడ లేదు. ఆ సమయములో ఒక ఆర్యుడు వారి ఆవేదను గ్రహించి, వారి వద్దకు వెళ్ళి మీరు భయపడ వద్దు. ఇందుకు మీకు ఒక ఉపాయము నేను చెప్పెదనని చెప్పి ఓదార్చెను. సోదరులారా ! మీకు మరెవ్వరి సహాయము అవసరము లేదు. కండ్లు కనబడని గుడ్డివానికి కాళ్లు బాగానే ఉన్నవి. కాళ్లు లేని వికలాంగునికి కండ్లు బాగానే ఉన్నవి. గుడ్డి వానిపై కుంటివాడు కూర్చొని మార్గ దర్శనము చేసినచో మీ ఉభయులకు లాభము కలుగునని బోధించెను. వారు అ అదే విధముగా సమన్వయ బుద్ధితో సంకటము నుండి తప్పించు కొనిరి.

మిత్రులారా ! ఈ అంధ-వికలాంగుల సమన్వయ న్యాయానుసారము, కేవలము భౌతిక వాదము గుడ్డిది మరియు కేవలము ఆధ్యాత్మిక వాదము కుంటిది. ఈ రెండింటి సహచరముతో, సమన్వయముతో, మానవులు భౌతిక సుఖము మరియు ఆధ్యాత్మిక శక్తి, శాంతిని పొందగలరు. కాని ఇచ్చట ఒక ముఖ్య విశేషమును గుర్తుంచు కొనవలసి యుండును. అదేమనగా గుడ్డివాని భుజముపై కుంటివానిని కూర్చొనబెట్టక, కుంటివాని భుజముపై గుడ్డివానిని కూర్చొన బెట్టినచో సంకటము మరింత పెరికి వినాశము సంభవించును. అనగా భౌతికవాద భుజముపై అధ్యాత్మికతాను ప్రతిష్టించ వలెను. అంతేకాని, అధ్యాత్మికతా భుజముపై భౌతికతను ప్రతిష్ఠించిన పురోగతి నష్ట భ్రష్టమగును. ఎల్లప్పుడు ఆధ్యాత్మి కతకు, భౌతిక సుఖముల కన్న అధిక ప్రాధాన్యత నీయవలెను. భౌతిక సుఖముల కొరకు ఎప్పుడు కూడ ఆత్మను అమ్ముకొనవద్దు. ఆత్మ పతనము చేసుకొన కూడదు. అన్న వస్త్రములు, గృహము మొదలగు భౌతిక వస్తువులు అవసరమే. మనము వాటిని సంపాదించుకొనవలెను. అందు కొరకు పూర్ణ పురుషార్థము చేయవలెను. వాటిని సమన్వయముగా, ఉపయోగించుకొని భౌతిక సుఖములను అనుభవించ వలెను. కాని ఆత్మ పతన మూల్యముపై కాదు. నైతికత ఆదర్శము లను త్యజించి, ఆత్మ హత్య చేసికొన కూడదు. మన శరీరము కొరకు లేదు. ఇది మరువ వద్దు. భోజనము మన కొరకు ఉన్నది. కాని భోజనము కొరకు మనము లేము. ఆత్మ యజమాని. బానిసకాదు. దానిని ఇంద్రియ రూప గుఱ్ఱము లకు బానిసను చేయవద్దు. శరీర కష్టములను సహించి కూడ, భౌతిక సుఖసాధనముల మూల్యమునుచెల్లించి కూడా మనము మన ఆత్మిక జీవనము యొక్క గౌరవమును మరియు నైతిక ఆదర్శములను రక్షించు కొనవలెను. ఇదే జీవన కళ.

మిత్రులారా ! మాతలారా ! ఏది దృష్యమాన మగుచున్నదో, అనగా కనబడుచున్నదో, అది ప్రకృతి. ఇది కూడా శాశ్వత సత్యమైనది. శ్రేష్ట మైనది. ఏది కనబడకున్నదో అనగా జీవాత్మ మరియు పరమాత్మ కూడ నిత్య సత్య శాశ్వతమైనవి.

ఈశ్వర-జీవ మరియు ప్రకృతి ఇవి మూడు సత్యశాశ్వత అనాది సత్తా కలిగిన పదార్థములని వేద శాస్త్రముల వలన తెలియు చున్నది. మనము ఎటు వెళ్లినను ఈ మూడింటి ప్రతీకలు దృష్య మాన మగును. ఇవి లేకుండ ఏ ఆట కొన సాగదు.

మనము ఒక విద్యాలయమునకు వెళ్లినామ నుకొండి ! అచ్చట ఉపాధ్యాయుడు-విద్యార్థి-పాఠశాల భవనము దృష్యమానమగును. అచ్చట ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి వీరిరువురు చేతన సత్తా కలిగిన జ్ఞానవంతులు. విద్యాలయ భవనము, అందలి సామాగ్రి భౌతికము. మనము ఒక వ్యాపార మండీకి వెళ్లినామనుకొండి. అచ్చట ధాన్యపు రాసులు కొనెవాడు మరియు అమ్మెవాడు దర్శన మిత్తురు. ఇచ్చట కూడ రెండు చేతన సత్తా కలిగిన బుద్ధి జీవులు కొనెవాడు, అమ్మెవాడు మరియు ధాన్యము దృష్యమాన మగును. ఈ మూడింటిలో ఏ ఒక్కటి లేకున్నను వ్యాపారము కొనసాగదు. విశ్వ వ్యాప్తమైన ఈ క్రీడలో కూడాఈ మూడు పదార్థములు ఉన్నవి. ఇవి లేకుండా క్రీడ కొనసాగదు. 1) "ఇదం సర్వం" ఈ భౌతిక విశ్వజగత్, 2) దానిని అనుభవించు జీవాత్మ 3) "యఃప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద రాజా, జగతో బభూవ" ఈ రెండింటి అధిష్ఠా తామహిమామయ పరమాత్మ

రండి ! మనము వీటి అస్తిత్వ విషయములో మరికొంత తెలుసుకొందాము. ఈ జ ప్రకృతితో తయారైన శరీరము. ఇంద్రియములు మరియు ఇతర భౌతికపదార్థములు మనకు ప్రత్యక్షమగు చున్నవి. ఇవి మిథ్య ఎట్లగును ? ఔను ! ఈ శరీరము ఇతర పదార్థములు భౌతికమైనవి. పరివర్తన శీలమైనవి క్షణభంగురమైనవే, కాని, అసత్-మిథ్యా (False) ఎంత మాత్రముకాదు. ఈ శరీరము ద్వారా సంసార జనుల వెంట జరుపు కొనబడుచున్న వ్యవహారములే కర్మఫల రూపములో మన భావి జీవన భూమికను నిర్మా ణము చేయును అప్పుడు ఇవి అసత్యమెట్లగును ? మీలో ఎవరైనా భౌతిక విజ్ఞాన శాస్త్ర విద్యార్థి ఉన్నాదా ? ఉంటె వారికితెలుసు (Matter is in due tidle) అనగా పదార్థము అవినశ్వరమై నది. ఇది యెప్పుడు నష్టము కాదు. లేకుండా పోదు. ఏ అణువు మరియు పరమాణువులతో ఏ వస్తువు తయారగునో, అది రూపాంతరము చెంది మరల అణుపరమాణు రూపములో ఉండును. ఇది నష్టమైతే లేకుండా పోదు. కావున ఈ ప్రకృతి సత్ పదార్థము. ఎప్పుడు శాశ్వతముగా ఉండును.

2) మన జీవాత్మ తనంతట తాను మనకు కనబడదు. కాని, దాని ఉనికిని అందరు గమనిం చెదరము. అనుభవము పొందెదరు.

సాధారణముగా మనముచెప్పుకొందుము. "నా శరీరము, నా తల, నా చేతులు, నా కాళ్లు, నా ముఖము, నా కాళ్లు, నా చెవులు, నా మాట యని." దీనివలన తెలియుచున్నదేమనగా నేను వేరు నా సంబంధించిన అవయవములు వేరని. "నేను" అనిచెప్పుకొనబడుచున్న పదార్థము ప్రత్యేకమైనదని తెలియుచున్నది. ఈ "నేను" సత్తా కలిగిన పదార్థము శరీరములో వ్యాపించి సంపూర్ణ శరీరమునకు గతిని, చేతనమును కలిగించుచున్నది. ఇదే, ఆ, చేతన సత్తా, ఇది జడశరీరమునకు గతిమానము కలిగించును. ఇది శరీరము నుండి వెడలి పోయిన తర్వాత శరీరము మరియు దాని అవయవములన్నియు అచేతనములై నిరర్థక మగును. బాల్యావస్థ యువావస్థ వృద్ధావస్థ వీటన్నిటి పరివర్తన శరీర మందే కలుగును. అనగా శరీరమునకే కలుగును. ఈ అవస్థలు ఆత్మకు కలుగవు. ఈ ఆత్మ అజర-అమర-అనాది-నిత్య-చేతన-శాశ్వతసత్తా కలిగిన పదార్థము. భగవద్గీతలో ఈ విధముగా చెప్పబడినది.

"న జాయతె మ్రియతే వాకదాచన, నాయం భూత్వా భవితా వాన్ భూయః । అజో నిత్యః శాశ్వతోఽయం పురాణోన హన్యతె హన్యమానె శరీర ॥"

"వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహణాతిన రోపరాణి తథా శరీరాని విహాయ జీర్ణాన న్యాని సంయాతినవాని దేహి ॥" అనగా మనుష్యులు ఎట్లయితె పాత వస్త్రములను త్యజించి క్రొత్త వస్త్రములను ధరింతురో, అదే విధముగా, ఆత్మపాత శరీర రూప వస్త్రమును త్యజించి క్రొత్త శరీరమును పొందును. ఈ విధముగ ఆత్మ సత్తాను గురించి కొంత తెలిసి కొన్నాము.

## श्रद्धांजलि



आर्य समाज दयालबावली हैदराबाद के प्रधान

### श्री जे.डी. इंदर सिंह जी का निधन

श्री जे.डी.इंदर सिंह (सुपुत्र स्व. देवी सिंह स्व. सेनानी) प्रधान आर्य समाज दयालबावली हैदराबाद का ७२ वर्ष की आयु में दि. २३-३-२१ को देहावसान हो गया। वे पंडित सोहनलाल वानप्रस्थी स्वतन्त्रता सेनानी के प्रिय शिष्य थे। वे पंडित जी के अंतिम क्षण तक पूरी तन्मयता व निष्ठा के साथ उनकी सेवा की। पंडित जी के जीवन से प्रभावित होकैर आर्य समाज से जुड़े। इनको आर्य समाज, राष्ट्रीय राजनीति के उतार चढाव, महापुरुषों की जीवनियों व घटनाओं की तथा इतिहास की अच्छी जानकारी थी। इनका बिछड़ना आर्य समाज की वह बड़ी क्षति है जिसकी पूर्ति अपूरणीय है। आर्य समाज इस क्षति को कभी नहीं भूल पाएगा। इनका अंतिम संस्कार वैदिक पद्धति से सभा उप-प्रधान पं. हरीकिशन जी वेदालंकार, पं. प्रियदत्त शास्त्री व अशोक कुमार श्रीवास्तव कोषाध्यक्ष सभा ने संपन्न करवाया। आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना, दिवंगत आत्मा के प्रति श्रद्धांजलि अर्पित करते हुए परमपिता परमात्मा से प्रार्थना करती है कि उनकी आत्मा को सद्गति प्रदान कर दुःखी परिवार को कष्ट सहने का साहस दें।

-विठ्ठल राव आर्य प्रधान, आर्य प्रतिनिधि सभा आ.प्र. -तेलंगाना

## श्रद्धांजलि



बरेली निवासी

### श्री राजेन्द्र कुमार अगरवाल जी का निधन

श्री राजेन्द्र कुमार अगरवाल जी का निधन दि. ३० मार्च २०२१ के दिन बरेली में हुआ। वे स्टेट बैंक में कार्य करते थे। सेवा निवृत होने के बाद पूर्ण रूप से आर्य समाज के लिए समर्पित हो कर कार्य करते रहे। वे आर्यसमाज का साहित्य लेकर सम्पूर्ण भारत भर भ्रमण करते रहे। समुचा उनका हैदराबाद के हर वर्ष होने वाले पुस्तक मेला में आना होता था। वृद्धावस्था में भी वे एक चपल कार्यकर्ता थे। आर्य समाज उनकी सेवाओं को सदैव याद रखेगा।

आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना, दिवंगत आत्मा के प्रति श्रद्धांजलि अर्पित करते हुए परमपिता परमात्मा से प्रार्थना करती है कि उनकी आत्मा को सद्गति प्रदान कर दुःखी परिवार को कष्ट सहने का साहस दें।

-विठ्ठल राव आर्य प्रधान, आर्य प्रतिनिधि सभा आ.प्र. -तेलंगाना

## श्रद्धांजलि



### आर्य समाज, सुल्तान बाज़ार की प्रधाना श्रीमती जयलक्ष्मी देवी जी का निधन

आर्य समाज, सुल्तान बाज़ार की प्रधाना श्रीमती जयलक्ष्मी देवी जी का निधन दयानन्द नगर, मलकपेट स्थित निवास पर गत रविवार को हुआ। जयलक्ष्मी देवी जी लंबे समय से बीमार थीं। हैदराबाद में श्रीमती जयलक्ष्मी देवी आर्य समाज की पहली महिला प्रधान थीं। वे आर्य कन्या विद्यालय, सुल्तान बाज़ार के प्रधान के रूप में भी कार्य किया। आर्य समाज सुल्तान बाज़ार में जयलक्ष्मी देवी ने कई कार्यक्रमों का सफल आयोजन किया।

वर्षों पहले वे आर्य समाज से प्रभावित होकर निडरता से श्री देवनाथ जी से अंतर्जातीय विवाह किया था। वे तमील भाषी व तमलिनाडु राज्य से थी। उस जमाने में जातीप्रथा के विरुद्ध उन्होंने एक क्रांतिकारी कदम उठाया था, जो कि सामाजिक ताने-बाने को देखते हुए एक जोखिम भरा कार्य था। इससे उनके साहस का परिचय दिखता है। उनमें अंत तक आर्य समाज के प्रति अटूट श्रद्धा थी। इस प्रकार जयलक्ष्मी देवी जी एक साहसी महिला कार्यकर्ता महिला थी। उनका निधन आर्य समाज के लिए एक बहुत बडी क्षति हैं।

आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना की ओर से दिवंगत आत्मा को श्रद्धांजलि अर्पित करते हुए परमपिता परमात्मा से प्रार्थना करते हैं कि उनकी आत्मा को सद्गति प्रदान करें तथा परिजनों को कष्ट सहने का साहस प्रदान करें।

-विठ्ठल राव आर्य

प्रधान, आर्य प्रतिनिधि सभा आ.प्र. -तेलंगाना

### ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ఆధ్వర్యంలో

# 146వ ఆర్య సమాజ స్థాపన దినోత్సవము

**తేది 11 ఏప్రిల్ 2021 ఆదివారము సా॥ 4.00 గం॥ల నుండి**

**స్థలము : పం. నరేంద్ర భవన్, రాజమొహల్లా, నారాయణగూడ, హైదరాబాద్**

ఆర్య సమాజ స్థాపన దినోత్సవ సందర్భములో మహాత్మ నారాయణ స్వామి కృతియైన **"కర్తవ్య దర్పణ"** (హింది) మరియు డా॥ కిశోరిలాల్ వ్యాస్ గారు రచించిన **"యుగద్రష్ట"-స్వామి దయానంద సరస్వతి** (హింది) పుస్తకాల ఆవిష్కరణ గావింపబడును. ఈ కార్యక్రమానికి **ముఖ్య అతిథిగా : ఆచార్య ఆనంద ప్రకాశ్ గారు** విచ్చేయు చున్నారు. సమయానికి అందరూ రాగలరని ప్రార్థన.

### आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में

# १४६वां आर्य समाज स्थापना दिवस

**रविवार दिनांक 11 अप्रैल 2021 सायं 4.00 बजे से**

**स्थान : पं. नरेन्द्र भवन, राजमोहल्ला, नारायणगुडा, हैदराबाद**

समाज की स्थापना के पूर्व सन्ध्या पर आर्य समाज का १९७वां आर्य समाज स्थापना दिवस दिनांक ११ अप्रैल २०२१ रविवार के दिन सायं ४-०० बजे मनाए जाने का निश्चय किया गया है । इस अवसर पर महात्मा नारायण स्वामी कृत **"कर्त्तव्य दर्पण"** तथा डॉ. किशोरी लाल व्यास कृत **"युगद्रष्टा"-स्वामी दयानन्द सरस्वती** पुस्तकों का लोकार्पण किया जाएगा । मुख्य अतिथि : आचार्य आनन्द प्रकाश जी रहेंगे। अधिक-अधिक संख्या में समय से भाग लेकर कार्यक्र को सफल बनाएं ।

| **विट्ठल राव आर्य**<br>प्रधान सभा | निवेदक | **वेंकट रघुरामुलु**<br>मंत्री सभा |
|---|---|---|

---

### ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ఆధ్వర్యంలో

# పురోహిత మరియు సిద్ధాంత ప్రశిక్షణ శిబిరము

**తేది 24 ఏప్రిల్ 2021 నుండి 9 మే 2021 ఆదివారము వరకు**

**స్థలము : పం. నరేంద్ర భవన్, రాజమొహల్లా, నారాయణగూడ, హైదరాబాద్**

వయస్సు 21 నుండి 50 సంవత్సరములు గల వారు ఈ శిబిరములో పాల్గొన వచ్చును. శిబిరములో పాల్గొనే వారు స్త్రీ, పురుషులు మరియు కుటుంబము గల వారు ఉండ వచ్చును. ఆర్య ప్రతినిధి సభ ఈ శిబరమును ప్రత్యేకంగా నిర్వహించుచున్నది కావున ఆసక్తి గలవారు ప్రతి వ్యక్తి రూ॥ 500/- సభ కార్యాలయంలో చెల్లించి తమ పేరును నమోదు చేసుకో గలరు. పేర్లను నమోదు చేసుకున్న వారు మాత్రమే శిబిరములో పాల్గొనుటకు అర్హులు. శిబిరంలో పాల్గొను వారు 15 రోజులు శిబిర స్థానంలోనే అనివార్యముగా ఉండవలసి ఉంటుంది. కావున అవసరమైన వస్తువులను తమ వెంట తెచ్చుకోగలరు.

శిబిర సంయోజకులు : **శ్రీ హరికిషన్ జీ వేదాంలంకార్,** ఉపప్రధాన్ సభ

ప్రశిక్షక ఆచార్యులు : **డా॥ వసుధా శాస్త్రీ గారు**
**శ్రీ పం. అరవింద్ శాస్త్రీ గారు, ఆచార్య విశ్వశ్రవః గారు**
**ఆచార్య సుమేధ గారు, ఆచార్య ప్రియదత్త్ శాస్త్రీ గారు**
**ఆచార్య వేదమిత్ర గారు, ఆచార్య సత్యవ్రత్ గారు** మరియు

ప్రాంతీయ, ఇతర ప్రాంత్రీయ మరియు జాతీయ ఆచార్యులు ప్రశిక్షణ ఇవ్వగలరు. శిబిరములో పాల్గొను వారు అనివార్యమైన వస్తువులతో తేది 24-4-2021 శనివారము సాయంత్రం 7-00 గం॥ల వరకు పం. నరేంద్ర భవన్, రాజమొహల్ల చేరుకోగలరు. ఇతర సమాచారం కొరకు సభ కార్యాలయమును మరియు ఆచార్య హరికిషన్ వేదాలంకార్ గారితో సంప్రదించగలరు.

భవదీయ

| **విఠల్ రావు ఆర్య**<br>ప్రధాన్ సభ | **హరికిషన్ వేదాలంకార్**<br>సంయోజకులు | **వెంకట రఘురాములు**<br>మంత్రి సభ |
|---|---|---|


**ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ**

మహర్షి దయానంద మార్గ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

ఫోన్ : 040-24753827, 24756983, 66756707, 9703066001

Email : **aryavithalrao@gmail.com, aryapratinidhisabhaaptelangana@gmail.com**


**పెరుగుచున్న కరొన సందర్భంలో ప్రభుత్వము కఠోరమైన ఆదేశాలు జారి చేసినచో శిబిరము రద్దు కావచ్చును. శిబిరములో రావుటకు సిద్ధమౌతు సభ ద్వారా జారి చేయబడే సూచనలను కూడ గమనించగలరు.**

Date of Publication 2nd and 17th of every Month, Date of Posting 3rd and 18th of every Month
आर्य जीवन 03-04-2021 Registered-Reg. No. D/RNP/HD/783/2021-23 RNI No. 52990/93

ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్షపత్రిక
Editor : Sri Vithal Rao Arya, M.Sc., LL.B., Sahityaratna.
Arya Pratinidhi Sabha A.P.-Telangana, Sultan Bazar, Hyderabad-500095.
Phone No. : 040-66758707, 24753827, Fax : 040-24557946.
Annual Subscription Rs. 250/- సంపాదకులు : విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ

To,

॥ ओ३म् ॥

## आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना के तत्वावधान में

# पुरोहित व सिद्धांत प्रशिक्षण शिविर

## दिनांक 24 अप्रैल 2021 से 9 मई 2021 रविवार तक

## स्थान : पं. नरेन्द्र भवन, राजमोहल्ला, नारायणगुडा, हैदराबाद

**21 वर्ष से 50 वर्ष** के आयु रखनेवाले महानुभाव (पुरुष व महिलाएं व परिवार सहित) जो वैदिक सिद्धांतों की जानकारी लेने में तथा पुरोहिताई के कार्य में आसक्ति रखते हों ऐसे महानुभाव प्रतिनिधि सभा के संयोजन में आयोजित सिद्धांत व पुरोहित प्रशिक्षण शिविर में भाग ले सकते है । भाग लेने वाले महानुभाव **रु. 500/-** सभा में जमा कर अपना नाम अंकित (रजिस्टर) करवा लें । पंजीकृत व्यक्ति ही शिविर में भाग ले सकते है । शिविर में भाग लेने वालों के लिए अनिवार्य होगा कि वे पूरे **15 दिन** इसी कार्य के लिए सुरक्षित रख लें ।

शिविर संयोजक : **श्री हरिकिशन जी वेदालंकार,** उपप्रधान सभा
प्रशिक्षक आचार्य : **डॉ. वसुधा शास्त्री जी**
**श्री पं. अरविंद शास्त्री जी, आचार्य विश्वश्रवा जी**
**आचार्या सुमेधा जी, आचार्य प्रियदत्त शास्त्री जी**
**आचार्य वेदमित्र जी, आचार्य सत्यव्रत जी** व

अन्य प्रांतीय तथा राष्ट्रीय आचार्य भी प्रशिक्षण देंगे । भाग लेने वाले शिविरार्थि अपना आवश्यक सामान अपने साथ लेते आएंगे । सभी शिवरार्थियों को **24-04-2021 शनिवार** सायं **7-00** बजे तक नरेन्द्र भवन पहूँचना अनिवार्य होगा । अन्य कोई भी सूचना प्राप्त करने के लिए सभा कार्यालय से या आचार्य हरिकिशन वेदालंकार जी से सम्पर्क करें ।

निवेदक

| | | |
|---|---|---|
| **विठ्ठल राव आर्य** | **हरिकिशन वेदालंकार** | **वेंकट रघुरामुलु** |
| प्रधान सभा | संयोजक | मंत्री सभा |

**आर्य प्रतिनिधि सभा आ.प्र.- तेलंगाना**
महर्षि दयानन्द मार्ग, सुल्तान बाज़ार, हैदराबाद दूरभाष : 040-24753827, 24756983, 66758707, 9703066001
Email : aryavithalrao@gmail.com, aryapratinidhisabhaaptelangana@gmail.com

बढ़ते करोना के संदर्भ में सरकार निर्देशों का सख्ति से पालन करने का आदेश देती है तो शिविर स्थगित भी किया जा सकता है । शिविर में आने की तय्यारी करें व साथ ही सभा के द्वारा जारी किए जाने वाले अगले सूचनाओं की प्रतिक्षा करें ।

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR.
*Editor* :Sri Vithal Rao Arya • E-mail : acharyavithal@gmail.com, Mobile : 09849560691.
సంపాదకులు : శ్రీ విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ, ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్ బజార్, హైదరాబాద్-95. Ph : 040-24753827, E-mail : acharyavithal@gmail.com
संपादक : श्री विठ्ठल राव आर्य, प्रधान सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स, चिक्कड़पल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशक : आर्य प्रतिनिधि सभा, आं.प्र. -तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद-500 095.